# త్రిశంకు స్వర్గం

నాదం జయరామ్



నీళ్లబిందె, వెన్నెల రాత్రిళ్లూ, మల్లెపూలూ, నొక్కులజుత్తూ, వీటిలో ఒకదానికొకటి సంబంధం లేకపోయినా, వీటిలో దేన్నిచూచినా, బాలాంబగారికి పాత జ్ఞాపకాలు కళ్ళముందు మెదులుతాయి. ఆ జ్ఞాపకాలు వెనక బాధ తప్ప ఆనందంలేదు, అదంతా తన యవ్వనంలో జరిగిపోయిన ఒకసుందర స్వప్నం. ఆ సుందరస్వప్నం అడపాదడపా హృదయాంతరాల్లోంచి, బయటికి తొంగిచూస్తూనే వుంటుంది, తనకు ఇష్టం లేకపోయినా.

ఇవ్వాళ తనకూతురు జయలక్ష్మి మూలంగా పాతజ్ఞాపకాలు మళ్లీ బాలాంబగారి కళ్ళముందు మెదిలాయి.

సాయంత్రం ఎవరో అబ్బాయి జయలక్ష్మి వెంట వచ్చాడు. కాసేపు జయలక్ష్మితో పిచ్చాపాటి మాట్లాడి వెళిపొయ్యాడు. తనకూతురు—ఆ అబ్బాయితో అట్లాచనువుగా మాట్లాడం బాలాంబగారికి— ఎందుకో అసహ్యంగా కనిపించింది.

"ఎవరే ఆ అబ్బాయి?" అన్నది.

"మాకాలేజీలో చదువుతున్నాడు. నా క్లాసే" అంది. కూతురు సమాధానంలోని నిర్లక్ష్యం బాలాంబగారికి చురుక్కున తగిలింది.

"నీ క్లాసయితే మట్టుకు ఇంటిదగ్గరకు రావలసిన అవసరమేమిటి"?అన్నది.

"అవసరముంటే తప్ప రాకూడదేమిటి?" అన్నది జయలక్ష్మి ముఖం చిట్లించి.

కూతురు నోటంట, బాలాంబగారు ఆశించిన సమాధానం అదికాదు. అందువల్ల ఆవిడకు అరికాలిమంట నెత్తికెక్కింది. బాజాగ్గా మందలించడానికి బదులు— ఘాటుగా నాలుగు అంటించింది. జయలక్ష్మి ఇక నోరెత్తలేక పోయింది. గుడ్లనీరుకుక్కుకుంటూ వెళ్లి మంచం కరుచుక పడుకుంది.

గోడగడియారం తొమ్మిది కొట్టినా జయలక్ష్మి అన్నానికి లేవలేదు. కూతుర్ని వదలి అన్నం తినడానికి ఆవిడకు మనస్కరించలేదు. బ్రతిమాలి అన్నానికి పిలవడానికి బాలాంబగారికి ఇంకా కోపం తగ్గలేదు, జయలక్ష్మిమీద.

[illegible] కూర్చొంది. విచ్చిన పువ్వులాంటి వెన్నెల. అనుకోకుండానే ఆవిడకు గత స్మృతులు కళ్లముందు కనిపించాయి.

అవును. అప్పుడు తనకు జయలక్ష్మి వయసే. జయలక్ష్మికన్నా అందంగా వుండేదేమో తను!

లేకపోతే సుందరం తనకోసం అంత ఇదయ్యేవాడా? సుందరం కొత్తగా టీచరుగా వచ్చాడు ఆవూరికి. నొక్కుల జుత్తు కంటికి అద్దాలు—లాంగుకోటెం వలుపైనా—చలాకీగా కూడ ముచ్చటగా ఉండేవాడు. ఎప్పుడూ సిగరెట్టు పెదవుల మధ్య కాలుతుండేది.

సాయంత్రమయ్యే సరికి, వూరిబయటికి చెరువుగట్టెంట షికారువచ్చేవాడు.

బిందెచంకనేసుకొని, సరిగ్గా అసమయానికే వచ్చేది తను. నీళ్లకనికాదు— సుందరాన్ని చూడడానికి!

తీరా అక్కడికి వెళ్లాక దించినకళ్లు పైకి లేవవు. వచ్చేసిగ్గు. గుబగుబానీళ్లు ముంచుకొని వెనక ఎవ్వరో తరుముతున్నట్లు నడచేది.

వెనకనైపు సుందరం తన్ను చూస్తున్నాడేమో...... కళ్లెత్తి చూద్దామంటేకళ్లూ కళ్లూ కలుస్తాయని భయం. వెనకాల తన్ను సుందరం చూస్తున్నా డనుకొనే సరికి—సిగ్గుతో ఒళ్లంతా కుంచించుకపొయ్యేది.

రాత్రి పడుకుంటే సుందరం కళ్లల్లో మెదిలేవాడు. హృదయంలో తేనెటీగల్లా తియ్యటి వూహలు లేచేవి.

మొదటిరోజు అతనితో మాట్లాడటం ఇప్పటికీ నిన్నా మొన్నా జరిగి నట్టుంటుంది.

నీళ్లుతీసుకొని వస్తున్నది తను. వెనకే వస్తున్నాడు అతను. ఎవ్వరన్నా చూస్తే? ఎందుకో భయం వేసిందితనకు. కాళ్లు తొట్రు పడుతున్నాయి.

"బాలాంబా మీపేరు"? వెనకనుంచి అడుగుతున్నాడు. తను అవును అనలేదు. కాదు అనలేదు. ఏమనడానికీగొంతు పెగల్లేదు. చెక్కిళ్లు ఎరుపు తేరుకుంది.

బాజాగ్గా నవ్వి సుందరం ముందువెళ్లి పొయ్యాడు. అతని నోటంట వచ్చిన ఆ ఒక్కమాటా, తన కన్నెమనసులో లేపిన కలవరానికి ఆనందానికి అవధులులేక పొయ్యాయి.

ఆరాత్రి తెల్లటి వెన్నెల్లో పక్కా కుదరక, నిద్రరాక, తెల్లవార్లూ జాగరణ చేసింది.

తెల్లవారిలేచి అద్దంలో చూచుకుంటే కళ్లు జ్యోతుల్లా వున్నాయి. అయినా— ఆకళ్లల్లో ఏదో కొత్త కాంతి తొంగి చూస్తోంది.

మొత్తానికి సుందరం గడుసువాడే.

మరుసటి రోజు మళ్లీ వెంటపడ్డాడు. ఏదో మాట్లాడు తాడన్నది తనకు తెలుసు మాటకు ఎట్లాసమాధానం చెప్పాలో మనసుతో రిహార్సల్ చేసుకొంటోంది తను.

"తలలో అన్నిపూలు పెట్టారే బరువనిపించదూ?" వూహించనిప్రశ్న. ఆ ప్రశ్నకు సమాధానం—చెప్పే గడుసుదనం తనకిలేదు. పూలే బరువయితే...... నవ్వే నవ్వును ఆపడానికి తను పెదిమలు బిగపట్టింది.

కుచ్చెళ్లూ ఎత్తి పట్టుకున్న చెంగు తీసి పూలు తడుముకుంది.

"మీతల్లో పూలు తొక్కుంటావని భయమా?"

అన్ని కొంటెప్రశ్నలు. దేనికీ సమాధానం చెప్పలేదు తను. ఏమనుకుంటాడో ఏమో? వయ్యారంగా మెడపక్కకి తిప్పి నడక వేగం హెచ్చించింది.

"వెనక ఎవరో తరుముతున్నట్టు అట్లా నడుస్తా రెందుకు. చీరచూడండి ఎట్లా తడిసిందో".

నిజమే— ముక్కమీద చీరంతా తడిసి వంటికంటుకుపోతోంది. సిగ్గూ కోపమూ రెండు కలిగాయి. చటుక్కున అంది "ఆడపిల్లల వెంట పడటం సరదా ఏమిటి మీకు? ముందు వెళ్లండి" అన్నది.

సుందరం ముందువెళ్లి పొయ్యాడు. ఎంత ఆపుకున్నా పెదిమల మీద తనకూ నవ్వు విచ్చింది.

ఆరాత్రి కళ్లు మూసుకుంటే—మంగళ

... కొత్త పెళ్లి కూతురిలా సిగ్గుపడి వంటింటివైపు తప్పుకుంది.




ఒకరి శిరోజ సౌందర్యంచూచి మరొకరు ఇక ఎంతమాత్రం అసూయపడవలసిన అవసరం లేదు. రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి.




రీటో కంపెని, మద్రాసు 1

ఆమర్ కోస్
(రిజిష్టర్డు)
స్వచ్ఛమైన గ్లూకోస్ పొడి. శీతల పానీయాలలో కలిపి త్రాగండి.

అమర్ చంద్ కోఠారీ చంద్
మద్రాసు-1.



# త్రిశంకు స్వర్గం

పెళ్లి చేసుకుంటాడేమో? వేమకోక వచ్చాం గడుపుకోడానికైతే తను అంగీకరిస్తుంటేమిటి? ఎట్లా తెలుసుకోవడం! కన్నవాళ్ళముఖంలోని తియ్యటి ఆశ అడుగంటానికి సాహసాన్నిచ్చింది.

“నాన్న కట్నం ఇవ్వలేరు. చేసుకుంటారా”? అడిగింది ఒకరోజు.

“కట్నం అవసరం లేదు. నువ్వే చాలు.”

బాలాంబ కళ్లతోనూ—నోటితో కృతజ్ఞతని వెల్లడి చెయ్యలేక పోయింది.

ఆ ఒకన్నవేళ వదలించడానికి నాన్న పడుతున్న అవస్థ గ్రహించలేనంత పసిదేమీ కాదు తను. పైకి వ్యక్తం చెయ్యక పోయినా, నాన్న తన విషయంలో పడుతున్న బాధ తనకి తెలుసు.

తనునాక ముగ్గురాడ పిల్లలు. ఇద్దరు మగపిల్లలు. పొలాలమీద వచ్చే ఆదాయమూ అంతంతమాత్రమే. పైగా బాకీలు. సంసారం ఎట్లా ఈడ్చుకు వస్తున్నాడో తనకు తెలుసు.

సుందరం విషయం చెబితే సంతోషిస్తాడు. విషయంచెప్పడానికి రెండుమూడు రోజులు తికమక పడి, ఎట్లాగైతే నేమి కడకు బయట పెట్టింది.

విని— సంతోషించలేదు. తన్ను అంగీకరించ లేదు. తల బాదుకున్నాడు. ముఖమంతా అసహ్యం పులుముకొని— తిట్లు లంకించు కొన్నాడు. అడ్డువచ్చినందుకు అమ్మకు నాల్గంటించాడు.

తనకో చేతనం లేదు. ఆయన ఏమి తిడుతున్నాడో కూడా వినిపించడం లేదు. పరువు, ప్రతిష్ట, వంశ గౌరవం ఇట్లాంటి పదాలు అస్పష్టంగా విన్నట్టు జ్ఞాపకం. ఇల్లు కైలుఖానా అయింది తనకు. తన ముఖంచూడటానికే కంటగింపులు, అమ్మా నాన్నాముఖాలు పక్కకు తిప్పుకుంటున్నారు.

మూడురోజులు ఏడుపు తప్ప అన్నం నిద్రాలేదు తనకి. ఏంతప్పు చేశానని తనకీ శిక్ష వేశారో అంతు పట్టలేదు.

“మూడు అమ్మాయీ మనసంతమంటున్నది (త్రిశంకు స్వర్గం: ఇందులో అడుగాగాలా అడుగుపెడితే తప్పు. ఎట్లా తప్పవుతుందో అడగ కూడదు. అన్నీ సహించడం నేర్చు కోవాలి. అంతకన్నా గత్యంతరం లేదు.”

తన అవస్థచూచి ఔదార్యదానికి వచ్చిన పక్కింటి పిన్నిగారన్న మాటలివి. ఆవిడ ఏమి చెప్పినా తన బుర్రకు అర్థంకాదు. ఆమె ట్రెయినింగు పాసయింది. అయినా వుద్యోగం చెయ్యడం లేదు. ఆమె భర్తా టీచరే.

“పిన్నీ నువ్వు వుద్యోగం చెయ్య కూడదూ?” అన్నది ఒకరోజు.

“మీచిన్నాన్న వద్దంటున్నారే” అన్నది.

“ఏం తప్పా?” అన్నది తను.

ఆరోజు ఇలాగే చెప్పింది. ఇవ్వాళ మళ్లీ అదేమాట అంటున్నది. తనకి అర్థం కాలేదు.

మూణ్ణెళ్ళు తిరక్కుండానే, నాన్న సంబంధం ఖాయంచేశాడు. సంబంధం ఖాయం చెయ్యడానికి మూడెకరాలపొలం అమ్ముతున్నపుడు కూడా నాన్నలో పెద్ద బాధ కనిపించలేదు. వూరికే సుందరం పెళ్లి చేసుకుంటావంటే—ఆయన తన దంతా ఎవ్వరో కొల్లగొడుతున్నట్లు బాధ పడ్డాడు.!

పెళ్లిఅయినాక బాలాంబ సుందరాన్ని నాన్న తిట్లనీ అన్నీ మరచి పోయింది.

ఇవ్వాళ జయలక్ష్మి మూలాన అదంతా జ్ఞాపకం వచ్చింది.

జయలక్ష్మి ఏం తప్పు చేసిందని తను దండించినట్లు? నరాల్లో జీర్ణించుకు పోయిన సాంప్రదాయం. అంతకన్నాఏంలేదు.

బాలాంబ చప్పున లేచి, జయలక్ష్మి మంచం దగ్గరికి వెళ్లింది. ఎంతగాఏడ్చిందో కళ్ళువాచి వున్నాయి. ఏడుస్తూనే ఎప్పుడో నిద్రపోయింది. బాలాంబ కనుగొలకుల్లో నీళ్లు నిలిచాయి. జయలక్ష్మిని చిన్న పిల్లలా గుండెలకదుముకొని తనూ పడు కుంది!